ఓసీ క్లబ్‌పై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు స్పందించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29 : పట్టణంలోని ఆక్రమణకు గురవుతున్న ఓసీ క్లబ్ స్థలంపై కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు స్పందించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బీ అజయ్‌సారథి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవకుండా చిరువ్యాపారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పురుగు కుమార్, రేషపల్లి నవీన్, సాంబలక్ష్మి, శ్రావణ్, ఫాతిమా, రమేశ్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకటరమణ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బండారు వెంకటరమణ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య సమక్షంలో నియమించినట్లు పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు నీల వెంకటేశ్, ఉపాధ్యక్షుడు మురళీధర్, మా అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఉపేంద్రం వెంకటరమణకు అభినందనలు తెలిపారు.

శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29 : మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శనిగపురంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసినవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ నిధుల ద్వారా వార్డులో బతుకమ్మ విగ్రహం, మెట్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు ఇలా చేశారని, ఈ ఘటనపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

జాబిలమ్మ కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న అతిథులు

జాబిలమ్మ కవితా సంపుటి ఆవిష్కరణ

డోర్నకల్, డిసెంబర్ 29: విజయవాడలోని కేబీఎన్ కళాశాలలో 28, 29వ తేదీల్లో జరిగిన తెలుగు మహాసభల్లో విత్తనాల సుధాకర్ రచించిన జాబిలమ్మ కవితా సంపుటిని ఆవిష్కరించారు. అతిథులుగా హాజరైన సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, నివేదికలోని మూడో సభా ప్రాంగణంలో కవులు సాధనాల వెంకటనాయుడు, రామయ్య, కవి రచయిత లెనిన్ శ్రీనివాస్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం సుధాకర్ సభలో కవితా పఠనం చేయగా పలువురు అభినందించారు. మహబూబాబాద్ నుంచి హాజరైన రిటైర్డ్ ఉపాధ్యాయులు నిరీక్షణ్‌రావు, సమ్మెట సతీష్ ఉన్నారు.

'అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు'

కేసముద్రం, డిసెంబర్ 29: ఇందిరా క్రాంతి పథంలో పనిచేసే వీవోఏలు అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఏపీఎం రాజవీర్ హెచ్చరించారు. కోరుకొండపల్లిలో మహిళా సంఘానికి సంబంధించిన డబ్బులు ఓ వీవోఏ సొంతానికి వినియోగించుకుందని ఏపీఎం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వీవోఏలు పుస్తక నిర్వహణ, సమావేశాల నిర్వహణ, ఆన్‌లైన్‌లో నమోదు వంటి పనులు మాత్రమే చేయాలని సూచించారు. మహిళా సంఘానికి సంబంధించిన డబ్బులు బ్యాంక్‌లో జమ చేయడం, డ్రా చేయడం వంటివి చేయొద్దని సూచించారు.

రైతుకు నష్టపరిహారం అందజేత

నర్సింహులపేట, డిసెంబర్ 29: మండలంలోని ముంగిమడుగు ఐకేపీ కొనుగోలు కేంద్రంలో కాంటా పెట్టిన ధాన్యం బస్తాలు మాయమైన ఘటనలో బాధిత రైతుకు పరిహారం అందించారు. గోల్‌బొడ్కు తండాకు చెందిన రైతు భూక్యా శ్రీను ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో 121బస్తాలు కాంటా పెట్టాడు. అందులో నుంచి 7బస్తాలు మాయం కావడంతో రైతు ఆందోళన చెందాడు. ఐకేపీ సిబ్బంది, మిగతా రైతులను అడిగినా తమకు తెలిదని చెప్పడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా ఆదివారం ఏడు బస్తాలకు సంబంధించిన నష్టపరిహారాన్ని ఐకేపీ సిబ్బంది రైతు శ్రీనుకు అందజేశారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

పెద్దవంగర, డిసెంబర్ 29: ఉరేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అనపురం సోమలక్ష్మి(58) భర్త సోమయ్య ఇటీవల మృతిచెందడంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కొడుకు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

LOSTS DOCUMENTS

My name is **Narravula Kiran S/o Venkateshwarlu**, R/o Incherupally, Venkatapur Mandal, Mulugu District. I lost my land Regd. Documents Gift Deed No. **5095/2016** While Travelling from Kesamudram (Stn.) to Korukondapally on my bike, so if found Please let me know Contact Number:
9705403712

WANTED

jobs Apply Now!

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎన్నాళ్లీ నిరీక్షణ!

- రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు
- జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 76,197 మంది
- ఏడాదిగా మంజూరు చేయని ప్రభుత్వం

మహబూబాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): రేషన్‌కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డుల ప్రక్రియను ఇంకా ప్రారంభించలేదు. కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు, వాటిల్లో మార్పులు చేర్పులు చేయకుండానే ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభించారు. దీంతో రేషన్‌కార్డు లేకపోవడంతో అర్హులైన వారు కూడా ఇందిరమ్మ ఇల్లు పొందే అవకాశాన్ని కోల్పోనున్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో అని ప్రజలు ఏడాది కాలంగా ఎదురుచూస్తూనే ఉన్నారు. రేపు మాపు అంటున్నారే తప్పా మంజూరు చేయలేదు. తాజాగా సంక్రాంతి నుంచి కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామని చెబుతున్నా, అప్పుడైనా ఇస్తారా లేదా అని ప్రజలు సందేహిస్తున్నారు. జిల్లాలో మండలాల వారీగా దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ 11,043, మరిపెడ 7,731, కురవి 7,032, తొర్రూరు 6,365, కేసముద్రం 6,635, డోర్నకల్ 5,821, నెల్లికుదురు 5,141, నరసింహుల పేట 3,988, గూడూరు 4,305, దంతాలపల్లి 3,535, గార్ల 3,532, బయ్యారం 3,446, పెద్ద వంగర 2,633, కొత్తగూడ 2,403, చిన్న గూడూరు 1,773, గంగారం 814 జిల్లా వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం, ఉన్న రేషన్ కార్డులు కొత్తగా మెంబర్ యాడ్ చేయడం కోసం దరఖాస్తు చేసుకున్నారు.

జీపీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి

కొత్తగూడ, డిసెంబర్ 29: గ్రామ పంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మనెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) అనుబంధ హెచ్-106 రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలో కొత్తగూడ, గంగారం మండలాల గ్రామపంచాయతీ వర్కర్స్ సమావేశం గుండె శ్రీను అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం జీపీ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. 51వ జీవోను సవరించి 2024 జనాభాకు సరిపడ సిబ్బంది సంఖ్య పెంచాలన్నారు. ఉన్నవారిపై పనిభారాన్ని తగ్గించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల నూతన కమిటీ ఎన్నికున్నారు. మండల అధ్యక్షుడిగా గుండె శ్రీను, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి రవి, బచ్చల నరేశ్, ప్రధాన కార్యదర్శిగా ఈసం కాంతారావు, సహాయ కార్యదర్శిగా చింత సంజీవ, ఈక వెంకటేశ్, కోశాధికారిగా బానోత్ అశోక్, కార్యవర్గ సభ్యులుగా చింత యాకయ్య, లేదల్ల రాజేశ్, సంగె రాజకొమురయ్య, ధనసరి సమ్మయ్య, మిడతపల్లి మహేశ్, ఎర్ర రామచందర్, గూడెల్లి రవి, బొక్క ప్రశాంత్ ఎన్నికయ్యారు. టీయూసీఐ నాయకులు ల్యాదెల్ల రాజు, రైతు సంఘం నాయకులు కంగాల పాపయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

గురువుకు 'వద్దిరాజు' నివాళులు

ఇనుగుర్తి, డిసెంబర్ 29: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు శ్రీనివాసాచార్యులు ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, సోదరుడు వద్దిరాజు కిషన్ హనుమకొండలోని గురువు స్వగృహానికి వెళ్లి గురువు పార్థివదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మెడికల్ షాపులు తనిఖీ చేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29 : జిల్లాలోని మెడికల్ షాపులను తనిఖీలు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ కోరారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని పలు మెడికల్ షాపులు జీఎస్టీ పేరుతో రోగుల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. పలుమార్లు ఫిర్యాదు చేయగా జిల్లా వైద్య శాఖ అధికారులు నామమాత్రంగా తనిఖీ చేసి జరిమానా, ఇతర చర్యలు తీసుకోలేదన్నారు. పట్టణంలోని అనేక ప్రైవేట్ హాస్పిటళ్లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలేదన్నారు. వెంటనే పట్టణంలోని మెడికల్ స్టోర్‌లను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

పులి చందు

చిన్నగూడూరు, డిసెంబర్ 29: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన పులి చందు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో చందు ను గ్రామస్తులు అభినందించారు. జిల్లా కేంద్రంలో ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు జరిగిన సీఎం కప్ జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో చందు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ తెలిపారు. ఈ నెల 30 నుంచి జనవరి 2వ తేదీ వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో చందు పాల్గొంటాడని పేర్కొన్నారు. స్థానిక హెచ్ఎం రవికుమార్ ఉపాధ్యాయుడు రెహమాన్ అభినందించారు.

చికిత్స పొందుతూ మృతి

నర్సింహులపేట, డిసెంబర్ 29: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఘటనలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన దొనికన యాకయ్య(37) ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శనివారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేయాలి

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదనాచారి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 29 : సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా సభ్యులు కృషి చేసినప్పుడే గమ్యాన్ని చేరుకుంటామని, ఐక్యతతోనే జాతి మనుగడ ముడిపడి ఉందని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా శ్రీ కామాక్షి విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మహిళా సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం హనుమకొండలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు గుగ్గిళ్ల శశిరేఖ అధ్యక్షతన, ప్రధాన సలహాదారులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు సమన్వయంతో నిర్వహించిన సమావేశంలో మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సమాజం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదన్నారు. జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టడమే పరమావధిగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కృషి చేస్తున్నదని తెలిపారు. సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ లాలుకోట వెంకటాచారి, హైకోర్టు న్యాయవాది పెండోట శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మీ రామాచారి, కోశాధికారి దంతోజు యశోద, అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రుద్రోజు భవానీ, కోశాధికారి నీలోజు అరుణ, సహాయ కార్యదర్శి పెండోట రమాదేవి, ఉపాధ్యక్షులు చెంగెల్లి హేమలత, కర్ణకంటి భారతి, కొత్తగట్టు మనోహర, దుద్దుకూరి పుష్పలీల, కొక్కొండ అమల, కార్యదర్శులు వంగల కల్పన, మడుపు మంజుల, మట్టెవాడ ఉమా మహేశ్వరి, కార్యవర్గ సభ్యులు కజాంపురం అశ్విని, చిలుకూరి రజిని, గుంటోజు పావని, శ్రీరామోజు నాగరాణి, మహారాజ సుజాత, సంస్థ సలహాదారులు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెండోట సురేశ్‌కుమార్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెండోట చక్రపాణి, వీణవంక సదానందం, రాష్ట్ర సంఘం కార్యదర్శి నీలోజు శ్రీనివాస్, వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు బండ్లోజు నరసింహాచారి, రాష్ట్ర సంఘం కార్యదర్శి, ఉమ్మడి జిల్లా వోపా వర్కింగ్ ప్రెసిడెంట్ పొడిచెట్టి విష్ణువర్ధన్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి, గాజోజు రాధ, కార్యదర్శి సుంకోజు లక్ష్మీ, సంస్థ ప్రధాన కార్యదర్శి రుద్రోజు భవానీ పాల్గొన్నారు.

అన్ని పంటలకు మద్దతు ధర కల్పించాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రైతులు

కేసముద్రం, డిసెంబర్ 29: రైతులు పండించిన ప్రతి పంటకూ మద్దతు ధర కల్పించాలని అభ్యుదయ రైతు కూరగాయల, పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం మండల అధ్యక్షుడు పోలెపల్లి చెన్నారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సంఘం భవనంలో ఆదివారం జరిగిన ఆ సంఘం సమావేశంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధర పొందేందుకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు మార్తినేని పాపారావు, ఎలుక రాంరెడ్డి, ఆకుల సుధాకర్, రడం శ్రీను, గంట రామ్మోహన్‌రెడ్డి, శాగంటి శ్రీనివాస్, ఎలగలబోయిన అనిల్‌కుమార్, పోలెపల్లి యాకుబ్ రెడ్డి, బొగ్గుల యాలాద్రి, కొల్లూరి శ్రీను, కముటం శ్రీధర్ బొడ్డు భిక్షం, జనిగల అనిల్ ఉన్నారు.

సమరశీల పోరాటాల పార్టీ.. సీపీఐ

డోర్నకల్, డిసెంబర్ 29: అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐదని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ 99వ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా సెకండ్ మెయిన్‌లైన్ సెంటర్‌లో అరుణపతాకాన్ని ఎగురవేశారు. 99ఏళ్లు పూర్తి చేసుకుని వందో ఏడాదిలో అడుగిడుతున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో తనదైన పాత్ర పోషించి, అనేక సంస్థానాలను భారత్‌లో విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. లక్షలాది ఎకరాలు పేదలకు పంచి కార్మికులకు అనేక హక్కులను సాధించినట్లు చెప్పారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరు నాగేశ్వర్‌రావు, మండల బాధ్యులు రమేశ్, ప్రభాస్, జన్ను స్వామి, మల్లికార్జున్, పాపారావు, సత్యం పాల్గొన్నారు.

అరుణపతాకాన్ని ఆవిష్కరిస్తున్న సుధాకర్‌రెడ్డి

ఎస్ఎస్‌ఏ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29 : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టీపీటీఎఫ్ ఆఫీస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎస్‌ఏ ఉద్యోగుల సమస్యలు 24రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. వారు పనిచేసే పాఠశాల నిర్వహణ కోసం ప్రత్యామ్నాయ టీచర్ల ఏర్పాటు సరికాదన్నారు. చర్చలకు పిలవకుండా జడ్పీ స్కూళ్ల టీచర్లను కేజీబీవీల్లో తాత్కాలికంగా సర్దుబాటు చేయాలని చూస్తోందని, ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం వారి సమస్యలపై దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం, ఉపేందర్, విష్ణువర్ధన్, రాజు, విద్యా సాగర్, యాకయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు. కాగా, సమగ్ర శిక్షా ఉద్యోగులు వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు బోనాలతో ర్యాలీగా వచ్చి ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి మనసు మార్చాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేశ్

ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తున్న ఎస్ఎస్‌ఏ ఉద్యోగులు

మహాసభల్లో కవులకు ఘనంగా సన్మానం

సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న తెలుగు మహాసభల నిర్వాహకులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29 : ప్రపంచ మహాసభల్లో పట్టణానికి చెందిన కవులను ఘనంగా సన్మానించారు. ఆరో ప్రపంచ తెలుగు మహాసభలు ఆదివారం విజయవాడలో ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో పట్టణ కవులు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రపు సత్యనారాయణ, డీ వెంకటరెడ్డి, ప్రభాకర్ కవిసమ్మేళనం పాల్గొని కవితా గానం చేశారు. వారిని తెలుగు మహాసభల కార్యనిర్వాహకులు పూర్ణచంద్రుడు, కొండ సుబ్బారావు, ప్రసాద్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



దాసరి శ్రీనివాస్

కేసముద్రం, డిసెంబర్ 29: మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కాముని కుమారస్వామి, కోశాధికారిగా బొద్దుల సురేందర్‌ను ఎన్నుకున్నారు. వేముల వెంకన్న, అల్వాల రామకృష్ణ, సెండెం రమేశ్, చిట్యాల వీరన్న, చల్లమల్ల కిరణ్, ప్రకాశ్, సమ్మయ్య, శ్రీరాములు, రాజేశ్‌కుమార్ ఉన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29 : రూరల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ టీ వెంకన్న వరంగల్ కమిషరేట్‌కు బదిలీ అయ్యారు. ఆదివారం రూరల్ ఎస్సై దీపికా, స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో వెంకన్నను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఇనుగుర్తి, డిసెంబర్ 29: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1980-81 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు వద్దిరాజు దేవేందర్, బైరు బాలయ్య, బైరు నర్సయ్య, గుజ్జునూరి బాబురావు, బత్తెం సోమయ్య, పోలోజు వ్యాకర్ణచారి, తాళ్లపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

ఇనుగుర్తి: పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థుల సమ్మేళన సన్నాహక సమావేశం

మరిపెడ, డిసెంబర్ 29: పూర్వ విద్యార్థుల సమ్మేళన సన్నాహక సమావేశం ఆదివారం మరిపెడ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. 1997-98 సంవత్సరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 45మంది విద్యార్థులు 28ఏళ్ల తర్వాత కలవనున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించేందుకు కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. సరిత, పావని, రాధిక, శ్రీదేవి, మంజుల, శ్రీదేవి, మైబుబి, చాంద్, వినోద, వసంత, నాగలక్ష్మి, సైదాబి, అమృత, నాగమణి, జ్యోతి, శోభ, హకీమ్, మీరా, వెంకన్న, రమేశ్, భూమేశ్, మల్లయ్య, వీరన్న, మల్సూర్, లింగస్వామి, శ్రీరాములు, నాగయ్య, ముత్తయ్య, సోమన్న, వెంకన్న, శ్రీను, రాజేష్, సైదులు, వెంకన్న, సత్యనారాయణ, శ్రీను, రమేష్, వీరన్న, మల్సూర్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న 1997-98 పదో తరగతి విద్యార్థులు

కామ్రేడ్ ధర్మన్న వర్ధంతి సభ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 29 : సీపీఐ నాయకుడు ధర్మన్న 24వ వర్ధంతి సభను ఆదివారం పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన స్తూపం వద్ద సీపీఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ధర్మన్న నిరు పేదలకు చేసిన సేవలను కొనియాడారు. అజయ్ సారథి, పెరుకు కుమార్, నవీన్, వెంకన్న, సాంబలక్ష్మీ పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీత ప్రభాకర్‌రెడ్డికి సన్మానం

బయ్యారం, డిసెంబర్ 29: ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతిముర్మ చేతులమీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పెసర ప్రభాకర్‌రెడ్డి మండల కేంద్రలోని జిల్లా పరిషత్ పాఠశాలో సన్మానించారు. ప్రభాకర్‌రెడ్డితో కలిసి చదుకున్న 1983 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు, అప్పటి గురువులు శాలువా కప్పి సన్మానించారు. గురువులు వెంకటరెడ్డి, ఆర్‌వీప్రసాద్‌రావు మాట్లాడుతూ విధులపై అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్ననాడు చదువు నేర్పిన గురువుల వల్లే తాను ఈ స్థాయికి వచ్చినట్లు చెప్పారు. పూర్వవిద్యార్థులు వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, వెంకటాచారి పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న స్నేహితులు, గురువులు

మహాకవులకు పుట్టినిల్లు ఓరుగల్లు

పాలకుర్తి/లింగాలఘనపురం, డిసెంబర్ 29 : ఓరుగల్లు మహాకవులు, ప్రాచీన ఆలయాలకు పుట్టినిల్లు అని హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్‌రావు అన్నారు. పాలకుర్తి సోమేశ్వరాలయం, వల్మిడిలోని సీతారాముల ఆలయంలో జడ్జి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. బమ్మెరలోని మహాకవి పోతన స్మృతి వనం, సమాధికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో ఆలయాలు, ప్రాచీన దేవాలయాలు అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. లింగాలఘనపురం మండలంలోని జీడికల్ వీరాచల సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. జనగామ జిల్లా జడ్జి రవీందర్‌శర్మ, సివిల్ జడ్జి రాధ, అడిషనల్ జడ్జి సందీప్ తదితరులు ఉన్నారు.

పోతన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాజేశ్వర్‌రావు